


న్యాల్‌కల్ : హద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎంపీ బీబీపాటిల్

# కారు.. కేసీఆర్ మాణిక్‌రావు


నినదించిన బీఆర్ఎస్ శ్రేణులు

- కాంగ్రెస్, బీజేపీ హామీలను నమ్మొద్దు
- బీఆర్ఎస్ గెలుపుతోనే ప్రజా సంక్షేమం
- కొనింటి మాణిక్‌రావును గెలిపించాలి
- జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్
- హద్నూర్‌లో ప్రజా ఆశీర్వాదసభ
- తరలివచ్చిన ప్రజలు, గులాబీ శ్రేణులు

న్యాల్‌కల్, నవంబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతున్నదని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ మొసలి కన్నీళ్లకు మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం,రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల్తు నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు మాట్లాడుతూ.. మీ ఇంటి బిడ్డగా వస్తున్నా.. కారు గుర్తుకు ఓట్లేసి తనను అశీర్వదించాలన్నారు. హద్నూర్ గ్రామంలో మాణిక్‌రావుకు మద్దతుగా నిర్వహించిన ప్రజా అశీర్వాద సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో అనందం వెల్లివిరిసింది. ఆశీర్వాదసభకు హాజరైన మంత్రి హారీశ్‌రావుకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కార్యవర్త దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, జడ్పీటీసీ స్వప్నకుమారి, ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, వీరారెడ్డి, చంద్రప్ప, పాండురంగారెడ్డి, బస్వరాజ్‌పాటిల్, పాండురంగారెడ్డి, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, సంగ్రాంపాటిల్, పాండురంగారెడ్డి, శ్రీనివాస్, భూమారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్, స్వామిదాస్, శేఖర్‌రెడ్డి, షకీల్ హైమద్, గౌసోద్దీన్, బక్కారెడ్డి, తుక్కారెడ్డి, అప్పారావుపాటిల్, సర్పంచ్‌ల ఫోరం, ఉప సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు రవికుమార్, షబ్బీర్‌ఖాన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వీరమణి, మహిపాల్, పీటర్‌రాజ్, చంద్రన్న, మారుతీయాదవ్, కుతుబోద్దీన్, మల్లారెడ్డి, అమీర్, రవికుమార్, ఎంపీటీసీలు సలీం, దేశెట్టిపాటిల్, వీరన్నపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు..**

కాంగ్రెస్‌ను గెలిపించిన కర్ణాటక ప్రజలు ఇప్పుడు లబోదిబోమంటున్నారని మెటల్‌కుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత రాజేందర్‌రెడ్డి, ప్రైవేటు ఉద్యోగి మల్లేశ్ అన్నారు. హద్నూర్‌లో నిర్వహించిన ఆశీర్వాదసభలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో మెటల్‌కుంటకు చెందిన రాజేందర్‌రెడ్డి మాట్లాడాడు. ఇటీవల కర్ణాటక రాష్ట్రం ముస్తార్‌వాడీ గ్రామంలోని అత్తగారి ఇంటికి వెళ్లానని, అక్కడి రైతులు కాంగ్రెస్ పాలనపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీజేపీ పాలనలో 7 గంటలు కరెంట్ వస్తే, కాంగ్రెస్ పాలనలో ఉదయం 2గంటలు, రాత్రికి 3 గం టలు మొత్తం 5 గంటల వస్తున్నట్లు చెప్పారని వివరించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరించారు. హద్నూర్‌కు చెందిన మల్లేశ్ మాట్లాడుతూ.. తాను పనిచేసే మీస్కో పరిశ్రమంలో కర్ణాటక ప్రాంతానికి చెందిన కార్మికులు పని చేస్తున్నారని, అక్కడి ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పాడు. కరెంట్ ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియని పరిస్థితి ఉన్నట్లు కార్మికులు చెబుతున్నారని తెలిపారు. కర్ణాటకలో అమలుకాని కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోవద్దని సూచించారు.



జహీరాబాద్ : మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రంజోల్ మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు



న్యాల్‌కల్ : మంత్రి హరీశ్‌రావుకు భారీ ర్యాలీగా స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు



కోహీర్ పట్టణంలో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

## 23న జహీరాబాద్‌కు సీఎం కేసీఆర్

- సభాస్థలాన్ని పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు



అల్గోల్ రోడ్డులో నాయకులకు సూచనలు ఇస్తున్న మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 23న జహీరాబాద్‌కు రానున్నారు. ఈ సందర్భంగా గురువారం జహీరాబాద్‌లోని పస్తాపూర్ శివారులో బహిరంగ సభాస్థలాన్ని మంత్రి హరీశ్‌రావు పరిశీలించి పలు సూచనలు చేశారు. 23న జహీరాబాద్ పట్టణంలో నిర్వహించే బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు చేయాలని మంత్రి హరీశ్‌రావు స్థానిక నాయకులకు సూచించారు. మంత్రి వెంట జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ పాల్గొన్నారు.



జహీరాబాద్ : ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎరుకలి సంఘం నాయకులు

## ఓటర్లను చైతన్యపర్చాలి

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్



సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 16 : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకునేలా ఓటర్లను చైతన్యపర్చాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా స్వీప్, తదితర నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులతోపాటు స్వీప్, ఓటరు చైతన్యంపై చేపట్టిన, చేపట్టాల్సిన కార్యక్రమాలపై గురువారం సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి ఓటరు కచ్చితంగా ఓటుహక్కు సద్వినియోగం చేసుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఓటరు అవేర్‌నెస్ ఫోరం ద్వారా ప్రతి ఓటరు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. నవంబర్ 30న విధిగా బాధ్యతగా ఓటు వేయాలని సూచించాలన్నారు. రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్లు, కాలనీలు, మున్సిపాలిటీల్లో, చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల్లో ఇతర సంస్థల్లో ఓటరు అవేర్‌నెస్ ఫోరం ఏర్పాటు చేసి, ఒకరిని నోడల్ అధికారిగా పెట్టాలన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, రిజిష్టర్ నిర్వహించాలన్నారు. సెక్టోరియల్ అధికారి సహకారంతో సీఎస్ఆర్ క్లస్టర్ అధికారులు ప్రతి పరిశ్రమల్లో సిబ్బంది, కార్మికులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. మండలం, క్లస్టర్, సెక్టార్ వారీగా వివరాలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ వర్కర్లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాలు నిర్వహించి, ఓటు హక్కు వినియోగించుకునేలా అందరికీ అవగాహన కల్పించాలన్నారు.

**ఓటరు స్లిప్పల పంపిణీపై సమీక్ష**

ప్రతి గ్రామంలో ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేశామని కలెక్టర్ శరత్ తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే అవగాహన సమావేశాల్లో ఓటర్లతో మాట్లాడాలని సూచించారు. పోలింగ్ కేంద్రం, గుర్తింపు కార్డు వివరాలు, ఓటు ప్రాధాన్యత, పోలింగ్ తేదీ తదితర విషయాలను వివరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పు అందించాలని, ఓటరు సమాచార స్లిప్పు అందలేదన్న ఫిర్యాదు రావద్దన్నారు. ఓటరు అవేర్‌నెస్ ఫోరం ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి అఖిలేశ్‌రెడ్డి, సెక్టోరల్ అధికారులు, ఈఎస్ఆర్ క్లస్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్

జహీరాబాద్, నవంబర్ 16 : అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేస్తున్నదని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు కోరారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రంజోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎంపీటీసీ రాంరెడ్డికి మాణిక్‌రావు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రాంరెడ్డితోపాటు రంజోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, రైల్వేబోర్డు సభ్యుడు షేక్ ఫరీద్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


## యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

**వేలం కోసం బహిరంగ ప్రకటన**

**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **27 నవంబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జహీరాబాద్ | వడ్ల కుమార్ | XXXXXXXXXX0501 | 204973 | 29-సెప్టెంబర్-23 | 60.500 | 52.500 |
| 2 | జహీరాబాద్ | గుండు సుధాకర్ | XXXXXXXXXX4155 | 177378 | 27-జూన్-23 | 47.700 | 44.000 |
| 3 | సిద్దిపేట | తూముల చందు | XXXXXXXXXX5221 | 122685 | 25-ఆగస్టు-23 | 37.150 | 32.450 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**